మటన్ ధమ్ బిర్యానీ మా ప్రత్యేకత
Cell:9966002727
భాషా భాయ్
మినీ ఫ్యామిలీ రెస్టారెంట్
వెజ్ & నాన్ వెజ్
Quality & Taste Guaranteed
- బిర్యానీస్
- పులావ్స్
- కర్రీస్
- చైనీస్
- ఇండియన్
- తందూరి
Shop No: 7 Police Ground Complex
Lakshmi Talkies Centre Machilipatnam

APTEL/2015/65279

V న్యూస్
మన ఊరు - మన వార్తలు
తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

AUTO CAR SPLASH
SRI VENKATA VIJAYA
WE WASH GENTLY, WE ALIGN QUICKLY
మార్కెట్ యార్డ్ గేటు ఎదురుగా, మాచవరం, మచిలీపట్నం.
We Do 3D Wheel Alignment, High Speed Car Foam Wash
గమనిక : మా వద్ద మొదటి సారి, WHEEL ALIGNMENT, WHEEL BALANCING & TYRE CHANGING చేయించుకున్న రోజు నుండి 15 రోజుల మధ్యలో ఒక సారి CAR FULL BODY WASH ఉచితంగా చేయబడును.
CAR FULL BODY WASH చేయించుకున్న రోజు నుండి 15 రోజుల మధ్యలో ఒక సారి WHEEL ALIGNMENT, ఉచితంగా చేయబడును.
పండుగలు మరియు ఆదివారములు పని చేయబడును
Prop : AVVN. Krishna Bandaru
Cell : 9032128666
6305677935
మా వద్ద అన్ని కంపెనీల టైర్లు ఆఫర్ రేట్లకే లభించును

సంపుటి :9 సంచిక : 193 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 18-12-2022 ఆదివారం పేజీలు :4 వెల : రూ.3/-

ఏప్రిల్ 1 నాటికి చైనాలో గరిష్ఠ స్థాయి కేసులు

బీజింగ్: ప్రజానిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో చైనా ప్రభుత్వం స్థానికంగా జీరో కొవిడ్ ఆంక్షలను సడలించిన విషయం తెలిసిందే. దీంతో దేశంలో కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నాటికి చైనాలో కరోనా కేసులు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్' అంచనా వేసింది. అప్పటికి మరణాల సంఖ్య 3.22 లక్షలకు చేరుకుంటుందని తెలిపింది. ఆంక్షల తొలగింపుతో 2023 నాటికి దాదాపు పది లక్షలకుపైగా పైగా మరణాలు సంభవించవచ్చని ఐహెచ్‌ఎంఈ పేర్కొంది.

ఏప్రిల్ 1 నాటికి చైనా జనాభాలో మూడింట ఒకవంతు ప్రజలకు మహమ్మారి సోకుతుందని ఐహెచ్‌ఎంఈ డైరెక్టర్ క్రిస్టఫర్ ముర్రే వెల్లడించారు. 'చైనా తన జీరో కొవిడ్ విధానానికే కట్టుబడి ఉంటుందని భావించలేదు. ఎందుకంటే.. తొలుత బయటపడిన వేరియంట్లను కట్టడి చేసేందుకు ఆ విధానం ప్రభావవంతంగా పని చేసి ఉండొచ్చు. కానీ, ఒమిక్రాన్ వేరియంట్‌ల అధిక వ్యాప్తి కారణంగా దాన్ని కొనసాగించడం అసాధ్యం' అని ముర్రే అన్నారు. ఇదిలా ఉండగా.. ఆంక్షలు ఎత్తివేసినప్పటి నుంచి చైనా అధికారికంగా కరోనా మరణాలను వెల్లడించలేదు. డిసెంబర్ 3న చివరిసారి విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ సంఖ్య 5,235కి చేరుకుంది. ప్రస్తుతం చైనా జనాభా 1.41 బిలియన్లుగా ఉంది.

మరోవైపు.. కౌన్సిల్ ఆన్ ఫారిన్ రిలేషన్స్‌లో గ్లోబల్ హెల్త్ సీనియర్ ప్రతినిధి యాన్‌జోంగ్ హువాంగ్ మాట్లాడుతూ.. 'చైనాలో 16.4 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. దీంతో కొవిడ్ పర్యవసనాలు తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. 80 ఏళ్లు, ఆపైబడినవారూ 8 మిలియన్ల మంది ప్రజలు ఉన్నారు. వారికి టీకాలు వేయలేదు. ప్రభుత్వం.. స్థానికంగా తయారు చేసిన వ్యాక్సిన్‌లకే ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పటికీ విదేశీ వ్యాక్సిన్‌లను ఉపయోగించడానికి ఆసక్తి చూపడం లేదు' అని తెలిపారు. టీకాల ప్రక్రియ ముమ్మరం చేయడంతో పాటుహొవెంటిలేటర్లు, అవసరమైన మందుల నిల్వలతో కరోనా పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధమైనట్లు చైనా జాతీయ ఆరోగ్య కమిషన్‌హొతెలిపింది.

R J
రాజస్థాన్ పుల్కా, జొన్నరొట్టి
మెయిన్ రోడ్ బస్ స్టాండ్, మచిలీపట్నం
మాకు ఎటువంటి బ్రాంచ్ లు లేవు

శ్రీ కామాక్షి రత్నాంబరేశ్వర స్వామి వారి దేవస్థానము
దేవి సెంటర్(మార్కెట్ సెంటర్), చిలకలపూడి, మచిలీపట్నం-2
తి.3-2-2023 నుండి తి.05-2-2023 వరకు
ధ్వజస్తంభము, పాలరాతి శ్రీ సాయిబాబా గారి విగ్రహం,
9 జంట నాగేంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగును
5వేలకు పైగా ఇచ్చే దాతలపేర్లు శిలాఫలకంపై చెక్కి దేవస్థానంలో ఏర్పాటు చేయబడును
మరిన్ని వివరములకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్లు :
సారేపల్లి వీరబ్రహ్మం(చిరంజీవి) Cell: 9052036575
కడకుదిటి తుకారం Cell:9291238885
మానేపల్లి దుర్గారావు Cell:9248095360

మూడేళ్లలో 1100 కేసులు.. కేంద్ర పెద్దలకు అమరావతి రైతుల లేఖ

ఢిల్లీ: అమరావతిని రాజధానిగా కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోం మంత్రికి అమరావతి జేఏసీ నేతలు వినతిపత్రాలు పంపారు. అమరావతి ఉద్యమంపై రాష్ట్రప్రభుత్వం చేసిన దాడులను ముగ్గురు పెద్దలకు లేఖలో ఏకరవు పెట్టారు. గత మూడేళ్లలో అమరావతి రైతులపై 1100 కేసులు నమోదు చేశారని వివరించారు. తమపై అన్ని రకాల వేధింపులకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడిందని, 200 మందికిపైగా రైతులుహొప్రాణత్యాగం చేశారని జేఏసీ నేతలు వివరించారు. ప్రధానమంత్రి స్వయంగా జోక్యం చేసుకుని అమరావతి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేలాది ఎకరాల భూమిని త్యాగం చేసిన రైతులకు న్యాయం చేయాలని విన్నవించారు.

అమరావతి రైతులను ఇబ్బంది పెట్టిన ఢిల్లీ పోలీసులు

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్షకు బయల్దేరిన అమరావతి రైతులను ఢిల్లీ పోలీసులు ఇబ్బంది పెట్టారు. సద్దర్జంగ్ రైల్వే స్టేషన్ నుంచి జంతర్ మంతర్ వైపు వస్తున్న మహిళా రైతుల బస్సులను పోలీసులు నిలిపివేశారు. దాదాపు రెండున్నర గంటల పాటు మహిళా రైతుల బస్సులను మార్గం మధ్యలోనే ఆపేశారు. తెదేపా ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ జోక్యంతో బస్సులను వదిలిపెట్టారు. మహిళా రైతుల బస్సులను నిలిపివేసిన విషయాన్ని ఢిల్లీ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో దాదాపు 2గంటల ఆలస్యంగా మహిళా రైతులు ధర్నా వద్దకు చేరుకున్నారు.

వైకాపా ప్రభుత్వం పెన్షనర్లకు తీవ్ర అన్యాయం చేస్తోంది: రిటైర్డ్ ఉద్యోగులు

విజయవాడ : పెన్షనర్లు చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.అల్ఫ్రెడ్ తెలిపారు. ప్రభుత్వం మారితే జీవితాలు మారుతాయని ఎంతో నమ్మకంతో ఎన్నికల్లో గెలిపించుకున్న ప్రభుత్వం.. పెన్షనర్ల వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ తమను కుంగదీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ డే ను స్థానిక ఐజీఎంసీ కాంప్లెక్స్‌లోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫ్రెడ్ మాట్లాడుతూ.. 11వ పీఆర్సీలో పెన్షనర్లకు తీరని అన్యాయం జరిగిందన్నారు. "చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 2019 మార్చిలో 20శాతం ఐఆర్ ఇస్తూ జీవో ఇచ్చి.. జూన్ నుంచి అమలు చేస్తామని పేర్కొన్నారు. ఇంతలో ఎన్నికలు రావడం, కొత్త ప్రభుత్వం ఏర్పడటం జరిగింది. కొత్తగా వచ్చిన ముఖ్యమంత్రి అత్యుత్సాహంతో 27శాతం ఐఆర్ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశాం. కానీ, ఫిట్‌మెంట్‌హొతగ్గించి 23 శాతం మాత్రమే ఇవ్వడంతో పెన్షనర్లు చాలా నష్టపోయారు" అని వివరించారు.



సరికొత్త రుచులతో..
9908844425
రామానాయుడుపేటలో కుల్ఫీహౌస్
KULFI HOUSE
PREMIUM KULFI
ONLINE delivery
we Undertake
Party Orders
Marraige Orders
రామానాయుడుపేట, పేర్నినాని ఇంటి దగ్గర, మచిలీపట్నం

New
Happie Day
The Grand...
వెజ్ & నాన్‌వెజ్ బిర్యానీస్ -తంధూరి - మిల్క్‌షేక్స్
రాజాగారి సెంటర్, మోర్ సూపర్ మార్కెట్ పక్కన, మచిలీపట్నం

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎటాక్.. పార్టీ నుంచి తొలగించాలని ఖర్గేకు డిమాండ్

ఢిల్లీ : చైనా యుద్ధానికి సిద్ధమవుతుంటే భారత ప్రభుత్వం నిద్ర పోతోందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ విమర్శలు ఎక్కుపెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌లో సైనికులు దెబ్బలు కాస్తున్నారంటూ భారత ఆర్మీహొనైతికతను దెబ్బతీసేలా వ్యవహరించిన రాహుల్‌ను పార్టీ నుంచి తొలగించాలని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు డిమాండ్ చేసింది. ఈ మేరకు భాజపా అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా విలేకరులతో మాట్లాడారు.

మల్లికార్జున ఖర్గే నిజంగా రిమోట్ కంట్రోల్డ్ అధ్యక్షుడు కాకపోతే.. వెంటనే రాహుల్‌ను పార్టీ నుంచి తొలగించాలని భాటియా డిమాండ్ చేశారు. విపక్ష పార్టీ దేశం పక్షాన ఉంటే వెంటనే పార్టీ నుంచి రాహుల్‌ను బహిష్కరించాలన్నారు. ఒకవేళ రాహుల్ గాంధీని తొలగించకపోతే ఆయనే పార్టీని ముందుండి నడిపిస్తున్నారని అనుకోవాల్సి ఉంటుందన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆ పార్టీ వైఖరికి అద్దం పడుతోందని విమర్శించారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు కాంగ్రెస్ అడ్డాగా మారిందని దుయ్యబట్టారు.

రాహుల్‌తో దేశానికే ఇబ్బంది

రాహుల్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజుజు సైతం విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ వల్ల దేశం పరువుపోతోందని ట్వీట్ చేశారు. ఆయనతో కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాదు.. దేశం మొత్తానికీ ఇబ్బంది అని వ్యాఖ్యానించారు.

ఇంతకీ రాహుల్ ఏమన్నారు?

పొరుగు దేశం చైనా మనపై యుద్ధానికి సిద్ధమవుతుంటే.. కేంద్రం నిద్రపోతోందంటూ రాహుల్ గాంధీ అన్నారు. చైనా గురించి ఇదే విషయాన్ని తాను గడిచిన రెండేళ్లుగా చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చైనా చొరబాట్లకు పాల్పడటం లేదు,హొయుద్ధానికి సన్నద్ధమవుతోందని..హొఈ వాస్తవాన్ని ప్రభుత్వం అంగీకరించడం లేదని చెప్పారు.హొభారత్ జోడో యాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రపంచకప్‌లో 'శాంతి సందేశం'.. జెలెన్‌స్కీ అభ్యర్థనకు ఫిఫా నో..

రష్యా : ప్రపంచకప్ వేదికగా ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన అభ్యర్థనను ఫిఫా తిరస్కరించింది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఖతార్‌లో ఆదివారం ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ పోరు జరగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు స్టేడియంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించేందుకు అంగీకరించాలని జెలెన్‌స్కీ కోరారు. కానీ, ఇందుకు టోర్నీ నిర్వాహకులు విముఖత చూపినట్లు తెలుస్తోంది. అయితే ఇందుకు సంబంధించి ఉక్రెయిన్, ఫిఫా నిర్వాహకుల మధ్య ఈ చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య పేరుతో దండయాత్ర మొదలుపెట్టిన విషయం తెలిసిందే. కొన్ని నెలలుగా సాగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ అతలాకుతలమైంది. దీంతో రష్యా దండయాత్రను ఆపి తమను ఆదుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పలుమార్లు అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను అభ్యర్థించారు. పలు దేశాల పార్లమెంట్‌లు, అంతర్జాతీయ సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రసంగించారు. గ్రామీ అవార్డులు, కేన్స్ ఫిలిం ఫెస్టివల్, జీ20 సదస్సులో జెలెన్‌స్కీ వీడియో ద్వారా శాంతి సందేశమిచ్చారు.

ఇదిలా ఉండగా.. రాజకీయపరమైన సందేశాలు, ఆందోళనలకు దూరంగా ఉండాలని ఫిఫా నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది టోర్నీకి పలు ఆంక్షలు కూడా విధించింది. ఆటగాళ్లు రెయిన్‌బో రంగుల్లో ఉండే దుస్తులు, చేతిబ్యాండ్‌లు ధరించడంపై నిషేధం విధించింది. అభిమానులు స్టేడియాల్లో నిరసనలు చేపట్టకుండా జాగ్రత్తలు తీసుకుంది.

ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానం

అమరావతి : ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానం తెస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2023–24 విద్యా సంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ రెండు సెమిస్టర్‌లు, పదో తరగతికి సంబంధించి 2024–25 సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టనున్నారు.హొఇక విద్యా సంవత్సరం ప్రారంభంలోనే రెండు సెమిస్టర్‌లకు జగనన్న విద్యా కానుక ద్వారా పుస్తకాలు పంపిణీ చేయనున్నారు.

ప్రజాస్వామ్యంపై ఎర్డో'గన్'

నియంతృత్వం బహురూపి. అది ఎప్పుడే రూపంలో ఉంటుందో, ఆద్యంతాలేమిటో ఎవరూ అంచనా కట్టలేరు. దాని ఉనికిని గుర్తించేలోపే అది అందరినీ ముంచేస్తుంది. మూడు దశాబ్దాల క్రితం సోవియెట్ యూనియన్ పతనమైనప్పుడు కాలక్రమంలో ఆ శిథిలాల్లోంచి పుతిన్ పుట్టు కొస్తాడనీ, మున్ముందు కొరకరాని కొయ్యవుతాడనీ యూరప్ దేశాలు అనుకోలేదు. సరిగ్గా టర్కీ విషయంలోనూ ఇప్పుడదే జరుగుతోంది. గత కొన్నేళ్లుగా టర్కీ అధ్యక్షుడు రిసెప్ తయీప్ ఎర్డోగాన్ విపరీత పోకడలు పోవడం కనబడుతూనే ఉంది. అయినా యూరొపియన్ యూనియన్(ఈయూ) పట్టనట్టు ఉంటోంది. ఇక ఇప్పుడు ఆయన అచ్చంగా పుతిన్‌ను అనుకరిస్తున్న వైనం కళ్లకు కడుతోంది.హొ

ఇస్తాంబుల్ మేయర్‌గా 2019లో ఎన్నికైన రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ(సీహెచ్‌పీ) నాయకుడు ఎక్రెమ్ ఇమామోలును ఎర్డోగాన్ ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఎన్నికల అధికారులను దూషించారన్న ఆరోపణతో ఇమామోలుకు గురువారం న్యాయస్థానం రెండేళ్ల ఏడునెలల జైలు శిక్ష విధించింది. వచ్చే ఏడాది జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన తనకు బలమైన ప్రత్యర్థి అవుతారన్న భయంతోనే ఎర్డోగాన్ పావులు కదిపి ఈ శిక్ష పడేలా చేశారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను పర్య వేక్షిస్తున్న ఉన్నత స్థాయి ఎన్నికల బోర్డు అధికార పక్షం చెప్పినట్టల్లా తలూపడం రివాజైంది. ఇటీవల కింది కోర్టులు సైతం అధికార పక్షం అభీష్టానికి అనుకూలంగా తీర్పులివ్వటం మొదలుపెట్టాయి. ఇస్తాంబుల్ మేయర్ ఎన్నిక వ్యవహారం ఆసక్తికరమైనది.

2019 మార్చిలో ఆ పదవికి జరిగిన ఎన్ని కల్లో ఇమామోలు స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. దీన్ని జీర్ణించుకోలేని ఎర్డోగాన్ ప్రభుత్వం ఆ ఎన్నిక రద్దయ్యేదాకా నిద్రపోలేదు. చివరకు అదే ఏడాది జూన్‌లో మరోసారి ఎన్నికలు నిర్వహిం చారు. ఈసారి ఇమామోలు ఏకంగా 8 లక్షల ఓట్ల మెజారిటీతో అధికార పక్ష అభ్యర్థిని చిత్తుచేశారు. రాజకీయంగా తన ఎదుగుదలకు మూలకారణమైన చోట ఎన్ని ఎత్తులు వేసినా ప్రత్యర్థి మేయర్ కావటం ఆయనకు కంటగింపైంది. ఇస్తాంబుల్ నగరం దేశానికి ఆర్థికంగా ఆయువు పట్టు. స్థూల దేశీయోత్పత్తిలో దాని వాటా 40 శాతం. అందుకే ఎర్డోగాన్ ప్రభుత్వం మేయర్ అధికారాలను కత్తి రించి, అడుగడుగునా ఇమామోలుకు అడ్డుపడటం మొదలెట్టింది.

ఇది చాలదన్నట్టు అధికారులను దూషించారన్న అభియోగం నమోదైంది. 2019 మార్చి ఎన్నిక రద్దు చేసిన అధికారులు బుద్ధిహీను లని అప్పట్లో ఇమామోలు వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఉన్న అధికార గణాన్ని ఇలా అనటం నేరమన్నది సర్కారు అభియోగం. తాజాగా ఈ కేసులో పడిన శిక్షను ఉన్నత న్యాయస్థానం ధ్రువీక రిస్తే అధ్యక్ష ఎన్నికలతో సహా ఏ ఎన్నికలోనూ ఇమామోలు అభ్యర్థిగా నిలబడలేరు. ఓటేసే హక్కు కూడా కోల్పోతారు. ఇప్పటికే సీహెచ్‌పీ పార్టీకి చెందిన మరో నేతకు ఇదే రకమైన శిక్షపడింది.హొ

టర్కీ జాతిపిత ముస్తఫా కెమెల్ అటాటుర్క్ నెలకొల్పిన సెక్యులర్ వ్యవస్థనూ, సంక్షేమ రాజ్య భావననూ 2003లో అధికారంలోకి రాగానే ఎర్డోగాన్ ధ్వంసం చేశారు. నయా ఉదారవాద విధానా లను చకచకా అమలుచేశారు. ఆ విధానాల పర్యవసానంగా అంతవరకూ ఒడిదుడుకుల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థ బలపడిన మాట నిజమే. వృద్ధి రేటు 9 శాతం దాటింది. కానీ సంపదంతా గుప్పెడుమంది సంపన్నుల చేతుల్లో కేంద్రీకృతమైంది. అవినీతి ఆకాశాన్నంటింది. అటుపై 2008 ఆర్థిక మాంద్యం తీవ్రంగా దెబ్బతీసింది. వృద్ధిరేటు 3 శాతానికి దిగజారింది. ఆ తర్వాత ఇస్లామిక్ భావజాల పరి రక్షకుడిగా ఎర్డోగాన్ అవతారమెత్తారు.

ఒకపక్క ఈయూలో భాగస్వామిగా ఉంటూనే అందులోని భాగస్వామ్య దేశాల వల్ల ప్రమాదం ముంచుకొస్తున్నదని ఊదరగొట్టడం ఆయన ప్రత్యేకత. కుర్దులను దేశానికి శత్రువులుగా చిత్రీకరించి వారి ప్రాంతాలపై వైమానిక దాడులు చేయటం, పెను ముప్పును నివారించినట్టు స్వోత్కర్షలకు పోవటం అలవాటు. ఇస్లామిక్ సిద్ధాంతాలు అవలంబిం చకపోతే దేశం నాశనమవుతుందని ఒకపక్క, ఐఎస్ ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచివుందని మరోపక్క ప్రచారం చేస్తూ 2015 నవంబర్ అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. అటుపై సైనిక తిరుగుబాటు డ్రామాను నడిపి తన పాలనను మరింత సుస్థిరం చేసుకున్నారు. ఇలా ఎప్పటి కప్పుడు జనం భావోద్వేగాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటూ వస్తున్న ఎర్డోగాన్‌ను 2019 ఇస్తాంబుల్ మేయర్ ఎన్నిక ఊహించని రీతిలో దెబ్బతీసింది.

టర్కీలో దాదాపు అన్ని రంగాలూ దెబ్బతిన్నాయి. నిర్మాణ రంగం కుదేలైంది. అన్ని రకాల సరఫరాలూ దెబ్బతిన్నాయి. ఆహారం, ఇంధనం ధరలు ఆకాశాన్నంటి ద్రవ్యోల్బణం 170 శాతం వరకూ పోయిందని ఆర్థికవేత్తల అంచనా. ఇలాంటి సమయంలో ఎర్డోగాన్‌ను ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం ఒకవిధంగా ఆదుకుంది. ఈయూకూ, పుతిన్‌కూ ఏర్పడ్డ విభేదా లను తెలివిగా సొమ్ము చేసుకుని లాభపడుతున్న ప్రపంచ నేతల్లో ఎర్డోగాన్ ఒకరు. ఎంతకాలం ఇలాంటి ఎత్తుగడలతో నెట్టుకొస్తారన్నది చూడాల్సి ఉంది. తనకు 2023 అధ్యక్ష ఎన్నికలే ఆఖరివని ఎర్డోగాన్ చెబుతున్నారు.

ఆయన గెలిస్తే భవిష్యత్తులో ఎన్నికలే ఉండవని విపక్షాలు భాష్యం చెబు తున్నాయి. పొరుగున పుతిన్ చేసిందేమిటో గమనిస్తే ఇలా అనటంలో వైపరీత్యమేమీ లేదు. మరో పుతిన్‌లా తయారై దేశంలో రాజకీయ ప్రత్యర్థులను సమాధి చేస్తున్న ఎర్డోగాన్‌ను నియంత్రించ టంలో విఫలమైతే, చూసీచూడనట్టు వదిలేస్తే స్వీయ వినాశనం కొనితెచ్చుకున్నట్టేనని ఇప్పటికైనా ఈయూ గుర్తించటం మంచిది.

మాండోసు తుఫాను కారణంగా దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి ....



(వి న్యూస్ బంటిమిల్లి): మాండోసు తుఫాను కారణంగా దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని, తడిసిన రంగు మారిన ధాన్యం ను నిభంధలను సడలించి కోనుగోలు చేయాలని అఖిల పక్ష రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బొల్లా .వెంకన్న రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. పంటలు నష్టపోయిన రైతులు అందరికీ తక్షణమే ఇన్సూరెన్స్ చేసి నష్టపరిహారం చెల్లించాలి, రైతులకు ఇబ్బంది లేని విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి, ధాన్యం సొమ్ము ను రైతులకు అందించి, రైతులను ఆదుకోవాలని బొల్లా కోరారు.

వీరవల్లిలో వాణి విద్యానికేతన్ లో రక్తదాన శిబిరం

- రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన మమతల పందిరి ఫేస్ బుక్ గ్రూప్ సభ్యులు

(వి న్యూస్ హనుమాన్ జంక్షన్): బాపులపాడు మండలం వీరవల్లి వాణి విద్యానికేతన్ ఆవరణలో మమతల పందిరి ఫేస్ బుక్ గ్రూప్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మమతల పందిరి ఫేస్ బుక్ వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించేందుకు విశిష్ట అతిథులుగా హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు నవీన్ నరసింహమూర్తి, తపన ఫౌండేషన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, వీరవల్లి మాజీ సర్పంచ్ నందమూరి మురళీకృష్ణ ప్రసాద్, వాణి విద్యానికేతన్ అధినేత నందిగం రవికుమార్ పాల్గొననున్నారని తెలిపారు. రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభించేందుకు సన్నాహాలు చేశారు. ఏర్పాట్లను మమతల పందిరి గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్, గ్రూప్ లోకల్ టీమ్ సభ్యులు వడ్డిల్లి లక్ష్మి, మొవ్వా వెంకటేశ్వరరావు, యనమదల రమేష్, జాస్తి భూపతి, కంపసాటి కొండ, బొర్ర శాంతి, కడియాల విజయలక్ష్మి, వడ్డీ వాసవి, వెంకట్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

గణేష్ నగర్ దొంగతనం నిందితులను పట్టుకున్న పోలీసులు

రక్షణ నిలయం గిద్దలూరు

(విన్యూస్ -గిద్దలూరు): గిద్దలూరు లో ఇంటిలో జరిగిన చోరీ విషయంలో ఐదుగుర్ని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి తొమ్మిది లక్షల యాభై వేలు 92 గ్రాముల బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరు గతంలో కూడా ఇలాంటి చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు. మొత్తం మీద 11 లక్షల 34000 నగదు బంగారు రికవరీ చేసినట్లు మార్కాపురం డిఎస్పి కిషోర్ కుమార్ వెల్లడించారు.

క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక గీతాలాపన పోటీలు

(విన్యూస్-మచిలీపట్నం): క్రిస్మస్ సందర్భంగా సెయింట్‌ఫ్రాన్సిస్ హైస్కూల్‌లో ప్రత్యేక గీతాలాపన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెయింట్ ఫ్రాన్సిస్ విద్యా సంస్థల డిజిఎం ఫాదర్ వి. జోజిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మచిలీపట్నం, పెడన, మంగినపూడి, కంకిపాడు, అవనిగడ్డ, కూచిపూడి, నాగాయలంక, యేసుపురం, చల్లపల్లి ప్రాంతాలకు చెందిన ఫాదర్లు, సిస్టర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది అంబేద్కర్, బి మణి, ఎఐసి సభ్యులు ముప్వల యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శృంగార లీలపై సీరియస్

- సొసైటీ డిప్యూటీ సెక్రటరీ హుటాహుటిన రాక విచారణ

-కఠిన చర్యలు చేపడతాం:డిప్యూటీ సెక్రటరీ మహ్మద్ ఉబెతుల్లా

(విన్యూస్ -మచిలీపట్నం): మచిలీపట్నంలోని మైనార్టీ గురుకుల బాలుర వసతి గృహం ప్రిన్సిపాల్ రాసలీలలపై మీడియాలో వచ్చిన కథనాలపై ఎపి రెసిడెన్షియల్ సంస్థ డిప్యూటీ సెక్రటరీ మహ్మద్ ఉబెతుల్లా తీవ్రంగా స్పందించారు. ఉదయం నుంచి వసతి గృహంలోని విద్యార్థి ప్రిన్సిపాల్ రాసలీలలను సెల్‌ఫోన్లో చిత్రీకరించిన అంశం సోషల్ మీడియాలో చక్కర్లుకొట్టింది. ప్రిన్సిపాల్ చంపేస్తారనే భయంతో సదరు విద్యార్థి తన బంధువుల ఇంటికి వెళ్లి జరిగిన విషయం చెప్పడం, వారు పోలీసులను ఆశ్రయించడం జరిగిందే. పోలీసులు మాత్రం మార్కులు రాలేదని ప్రిన్సిపాల్ కొట్టినట్లుగా ఫిర్యాదు వచ్చిందని, ప్రిన్సిపాల్‌ను పిలిచి విచారించగా అదే ఆయన కూడా చెప్పారని పేర్కొన్నారు. వీడియో చక్కర్లపై పోలీసులు మాత్రం సదరు విద్యాసంస్థ ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి ఫిర్యాదు రాలేదని, చర్యలు వారే చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.

హుటాహుటిన వచ్చిన డిప్యూటీ సెక్రటరీ

ఎపి రెసిడెన్షియల్ఎడ్యుకేషనల్ సొసైటీ డిప్యూటీ సెక్రటరీ మహ్మద్ ఉబెతుల్లా హుటాహుటిన మచిలీపట్నంకు చేరుకున్నారు. వెంటనే మైనార్టీ గురుకుల బాలుర వసతి గృహం ప్రిన్సిపాల్ఆనందబాబు వ్యవహారశైలిపై వసతి గృహంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. ఉపాధ్యాయులను పిలిచి పలు వివరాలు సేకరించారు. వసతి గృహం పరిస్థితులను పరిశీలించారు. ఆయా రికార్డులను పరిశీలించారు. ఒకొక్కరిని పిలిచి విచారించడం ఆరంభించారు. మధ్యలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బడి గుడి వంటిదని, అటువంటి ప్రదేశంలో ఈ తరహా చర్యలు చేపట్టడం దారుణమైన విషయమని ఆయన స్పష్టం చేశారు. పూర్తిగా విచారించి ఇద్దరిపై చర్యలు చేపడతామన్నారు. అవసరమైతే సస్పెండ్ తదితర చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

కవి సామ్రాట్ డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ రచనలు, కవిత్వం భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలి : ప్రముఖ న్యాయవాది, వింజమూరి శివరాం

(వి న్యూస్ మచిలీపట్నం): కవి సామ్రాట్ బిరుదాంకితుడు, డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ రచనలు, కవిత్వం, ఆధ్యాత్మిక వంటి విషయాలు నేటి తరం వారికి తెలియజేసేలా ఆదివారం సాయంత్రం గం. 5:30 ని:లకు కవి సామ్రాట్ విశ్వనాథ ప్రతిభా భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో బచ్చుపేట మహతి కళావేదిక నందు నిర్వహించే ఉపన్యాస సాహిత్య సభకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కవి సామ్రాట్ విశ్వనాథ ప్రతిభాభారతి ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. శనివారం కవి సామ్రాట్ విశ్వనాథ ప్రతిభాభారతి ట్రస్ట్ సభ్యులు డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ రచనలు, కవితలు తెలియజేసే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కవి సామ్రాట్ విశ్వనాథ ప్రతిభాభారతి ట్రస్ట్ సభ్యుడు,ప్రముఖ న్యాయవాది, వింజమూరి శివరాం మాట్లాడుతూ... జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ, కళా ప్రపూర్ణ కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ కీర్తిని చిరస్థాయిగా నిలపడానికి కవి సామ్రాట్ విశ్వనాథ ప్రతిభా భారతి ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ఈ ట్రస్ట్ ప్రతి ఏటా ఒక ప్రముఖ పండితుడిని ఆహ్వానించి విశ్వనాథ రచనలను గురించి నేటి తరం వారికి తెలియజేస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తూ సత్కరించడం జరుగుతుంది అన్నారు. అందులో భాగంగానే ఆదివారం సాయంత్రం బచ్చుపేట మహతి కళావేదిక నందు చరిత్ర విశ్లేషకుడు, పత్రికా రచయిత, కవి, ప్రముఖ న్యాయవాది తంగేడు కుంట హెబ్బార్ నాగేశ్వరరావు హైదరాబాదు నుండి విచ్చేస్తున్న సందర్భంగా పలువురు కవులు, రచయితలు విచ్చేసి కవి సామ్రాట్, కళా ప్రపూర్ణ డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ కీర్తిని చాటేలా ఉపన్యాస కార్యక్రమం నిర్వహించి, అనంతరం కవులకు, రచయితలకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ తెలుగు రచయిత కవి సామ్రాట్ బిరుదాంకితుడు ఆయన రచనలలో కవిత్వం, నవలలు, నాటకీయ నాటకం, చిన్న కథలు, వారి ప్రసంగాలు, చరిత్ర, తత్వశాస్త్రం, సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, భాషాశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, స్పృహ అధ్యయనాలు, జ్ఞాన శాస్త్రం, సౌందర్యం, ఆధ్యాత్మికత వంటి అనేక రకాలైన విషయాలను మనం తెలుసుకోవాల్సి ఉంది అన్నారు. డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ గురించి పలు విషయాలు భావితరాలకు తెలియజేసేలా కవి సామ్రాట్ విశ్వనాథ ప్రతిభా భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో కరపత్రాలను ముద్రించి ఆవిష్కరించి పంపిణీ చేయడం జరుగుతోంది అన్నారు. అందులో భాగంగానే ఈ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది అన్నారు. ఆదివారం సాయంత్రం బచ్చుపేట మహతి కళావేదిక నందు జరిగే డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ ఉపన్యాస సభా కార్యక్రమానికి సాహిత్య అభిమానులు అందరూ హాజరుకావాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వింజమూరి శివరాం తో పాటుగా వింజమూరి లలితా కుమారి, మద్రివాడ ప్రభాకర్ శర్మ, పి.వి. ఫణి కుమార్, బీహెచ్ జానకిరామశాస్త్రి, అయినంపూడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జన్మదినం సందర్భంగా జగనన్న... క్రీడా సంబరాలు

(విన్యూస్, పెనమలూరు): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పెనమలూరు నియోజకవర్గంలో జగనన్న... క్రీడా సంబరాలు నిర్వహించాలని పెనమలూరు నియోజకవర్గం లోని మండల స్థాయి ఎడ్యుకేషనల్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన పెనమలూరు మండల పరిషత్ కార్యాలయం నందు నియోజకవర్గం లోని పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాలకు చెందినఎంఈఓ లు, ప్రభుత్వ పాఠశాల పిఈటిలతో సమావేశమయ్యారు. డిసెంబర్ 21న ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించాలని అందుకు కావలసిన కార్యాచరణ సిద్ధం చేయవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా బాలికల కు కూడా ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు.

కరగ్రహారం లేఅవుట్ సందర్శించిన జాయింట్ కలెక్టర్ లేఅవుట్ మెరక పనులు వేగవంతం గావించాలి

(వి న్యూస్ మచిలీపట్నం): జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ శనివారం బందరు మండలం కరగ్రహారం జగనన్న లేఅవుట్ సందర్శించి లేఅవుట్ మెరక పనులు పరిశీలించారు. లేఅవుట్ లో ఎ. బ్లాకులో ఎంత మందికి ప్లాట్లు ఇచ్చారు? మెరక చేయుటకు ఎన్ని వాహనాలు కావాలి? ఎన్ని రోజుల సమయం పడుతుంది? ఎర్త్ సోర్స్, లేఅవుట్ లో ఆప్షన్ 3 క్రింద ఎంత మంది లబ్దిదారులు ఆప్షన్ ఇచ్చారు? తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్ మెరక పనులు వేగవంతం గావించాలని లబ్దిదారులు గృహ నిర్మాణాలు మొదలు పెట్టుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జెసి అధికారులను ఆదేశించారు. అనంతరం బందరు పోర్టు అభివృద్ధిలో భాగంగా రోడ్డు రైల్ కనెక్టివిటి కోసం భూసేకరణ పనులు ఎంత వరకు వచ్చాయి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. భూసేకరణ వేగవంతం గావించాలన్నారు.హొస్థానిక జిల్లా కోర్టు రోడ్డులో మినిస్టేడియంకు స్థలం కేటాయింపునకు అనువైన స్థలం పరిశీలించి, మీనిస్టేడియం ఏర్పాటుకు అనుకూల అంశాలపై అధికారులతో చర్చించారు.

బందరు ఆర్ డివో ఐ.కిషోర్, డ్వామా పీడీ/హౌసింగ్ పీడీ ఇన్చార్జి జి.వి. సూర్యనారాయణ, పంచాయతీరాజ్ ఎస్ ఈ ఈరాస్వామి, మున్సిపల్ కమీషనర్ చంద్రయ్య, తహసిల్దారు డి. సునీల్బాబు, తదితర అధికారులు జాయింట్ కలెక్టర్ వెంట ఉన్నారు.

మాండూస్ తుఫాను తో దెబ్బతిన్న రైతుల్ని ఆదుకోవడం చేతగాని, వ్యవసాయం తెలియని ముఖ్యమంత్రి, వైసీపీ పాలకులు ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం...

- తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ...

(వి న్యూస్ మచిలీపట్నం): తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ శనివారం మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం వివరాలు మూడేళ్లు వర్షాలుండికూడా రాష్ట్ర రైతాంగం ఏం బాగుపడింది? జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకుల హాయాంలో రైతులుబాగుంటే, రైతుఆత్మహత్యల్లో రాష్ట్రం 3వస్థానంలో ఎందుకుంది? ప్రభుత్వం తక్షణమే తడిచిన, రంగుమారిన ధాన్యాన్నికి నిబంధనలు సడలించి సకాలంలో రైతులకు డబ్బులివ్వాలి. వర్షాలకు దెబ్బతిన్న శనగ,పొగాకు,మిరప,మొక్కజొన్న,మినుము ఇతర వాణిజ్యపంటల వివరాలు సేకరించి,తక్షణమే రైతుల్ని ఆదుకోవాలి. పంటలు నష్టపోయిన రైతులందరికీ ఈక్రాప్ తో సంభంధం లేకుండా తక్షణమే ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు.

వరి, శనగ,మిరప,మినుము మొక్కజొన్న పంటలు పెద్ద ఎత్తున సాగు చేయడం జరిగిందని అన్నారు.హొఖరీఫ్ పంటకు సంబంధించి ఈక్రాప్ నమోదు కాలేదని నమోదు కాకపోతే నష్టపరిహారం ఏ ప్రాతిపదికన ఇస్తారో రైతాంగానికి అర్థం కాక ఆందోళనలో ఉన్నారని తెలిపారు. గతంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే ఈ క్రాప్ నమోదు కూడా ప్రారంభించే వారిని ఈ సమయానికి పంట నమోదు కూడా పూర్తిస్థాయిలో జరిగిందేదని తద్వారా ప్రకృతి విపత్తుల వలన ఏదైనా నష్టం జరిగితే నష్టపరిహారం వెంటనే అందేదన్నారు. వ్యవసాయ శాఖ ఉపసంచాలకులలను అడిగితే యాప్ ఓపెన్ కావడం లేదని ఇప్పుడే ఓపెన్ చేసి ఇప్పుడే నష్ట పరిహారాన్ని నమోదు చేస్తాం అనడం, అటు ప్రభుత్వం ఇటు అధికారుల వైఫల్యానికి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఇంతకుముందు ప్రభుత్వమే భూసార పరీక్షలు నిర్వహించి,రైతులకు ఒక షెడ్యూల్ ప్రకారం ఏ ఏ పంటలు వేసుకోవాలో, ఏ పంటకి భూమి అనుకూలంగా ఉందో రైతులకు అవగాహన కల్పించి రైతన్నకు అండగా నిలబడడం జరిగిందన్నారు. కానీ రాష్ట్రంలో నేడు ఆపరిస్థితి పూర్తి విరుద్ధంగా ఉందని ఎవరి బ్రతుకు వాళ్ళదే అన్న చందంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాల్వా పంటకు నీరు ఇచ్చే పరిస్థితి లేదని సాక్షాత్తు మంత్రి జోగి రమేష్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని, దాల్వా పంటకు నీరు ఇవ్వలేని సందర్భంగా మినుము, పెసరా, నువ్వులు విత్తనాలు రైతులకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనగ పంటకు 80% రాయితితో విత్తనాలు మాత్రమే అందజేస్తామని అధికారులు చెప్పడం సమంజసం కాదని, విత్తనాలతో పాటు వంట నష్టపరిహారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పంట వేల ఎకరాలపైగా సాగు చేశారని ఇప్పటికే ఒక్కొక్క ఎకరాకు 20వేల నుండి 25 వేల వరకు పెట్టుబడులు పెట్టడం జరిగిందని, నీట మునిగిన పంటలు చూసి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారన్నాని ఆవేదన వ్యక్తంచేశారు. తెదేపా హయాంలో ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులు, తుపాన్లు, భారీవర్షాలు, వరదలు, అకాల వర్షాలు, పిడుగుపాటు తదితర సమాచారం అంతా వాతావరణ శాఖ, ఇస్రో తదితర సంస్థల భాగస్వామ్యంతో రియల్ టైమ్ గవర్నెన్స్(ఆర్టీజిఎస్) ద్వారా అధ్యయనం చేసి, ఆయా శాఖలను సకాలంలో అప్రమత్తం చేసి, 1100 కాల్ సెంటర్, పరిష్కార వేదిక ద్వారా ముందస్తు హెచ్చరికలతో నష్ట నివారణ చర్యలు చేపట్టడం జరిగేదని. ప్రకృతి వైపరీత్యాల్లో ప్రభుత్వమే ముందుకొచ్చి ఆదుకోవాలి,నష్టపోయిన రైతులను,పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతుల పట్ల బాధ్యత లేని ప్రభుత్వం పలు రిజర్వాయర్ లో గేట్లు ఊడిపోయి నెలలు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో మరమ్మతు చేపట్టలేని చేతకాని ప్రభుత్వమని ధ్వజమెత్తారు. రైతులకు అవసరమైనప్పుడు నీళ్లు రావని వర్షం పడుతుంటే అధికారులు కాలువలు వదులుతున్నారని తద్వారా కాలువ కట్టలు పగులడం, నీటి పరిమాణం పెరిగి పంటలకు మరింత నష్టం వాటిల్లిందని అన్నారు. గడచిన మూడున్నరేళ్ళ కాలం నుండి నీరు పూర్తిస్థాయిలో ఉంది కానీ ఎక్కడా కూడా పంట పండింది లేదని రైతుకి రూపాయి చేతికి వచ్చింది లేదని తెలిపారు. అన్నం పెట్టే అన్నదాతకు పార్టీలు అంటగట్టి వచ్చిన ఇన్సూరెన్స్ వెనక్కు పంపిన ఘనత జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులకే దక్కిందని ఇలాంటి దుర్మార్గపు చర్యలను మానుకోవాలని హితవుపలికారు. గత సంవత్సరం నష్టపోయిన రైతులకు అరకొర సహాయం చేశారని, ఈ సంవత్సరమైనా పంటనష్టపోయిన రైతులకు పార్టీలకు సంభంధం లేకుండా నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. జిల్లాలో భారీవర్షాల కారణంగా వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లి,దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలి, ప్రభుత్వం పంట నష్టంపై సర్వే నిర్వహించి ఈక్రాప్ తో సంభంధం లేకుండా తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని గోపు సత్యనా రాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, పి.వి. ఫణి కుమార్, బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.

సంచలనం సృష్టించిన చిన్నారి ఇందు కి మంత్రి మల్లారెడ్డి,మేయర్, డిప్యూటీ మేయర్ ఘన నివాళి

- కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన మంత్రి

(వి న్యూస్ జవహర్ నగర్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్టీఆర్ నగర్ కు చెందిన చిన్నారి ఇందు చెరువులో పడి అనుమానాస్పదంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి,మేయర్ మేకల కావ్య,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,జవహర్ నగర్ డివిజన్ల కార్పొరేటర్లు పెద్ద ఎత్తున చిన్నారి ఇందు ఇంటికి చేరుకొని నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇందు మృతికి సంతాపం తెలుపుతూ ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి లక్ష పదివేల రూపాయలు ఇందు కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబం లో ఇద్దరు పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ,గంజాయి బ్యాచ్ ఆగడాలు అంబేద్కర్ నగర్ వైన్సును మూసివేయాలని అదేవిధంగా జవహర్ నగర్ లో ఉన్నటువంటి చెరువుల చుట్టూ ఫెన్సింగ్ వేయాలని ప్రతి గల్లీకి,చెరువుల వద్ద సీసీ కెమెరాలు అమర్చలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ లో ఉన్నటువంటి వైన్స్ ను తొలగించే ఏర్పాటు చేస్తామన్నారు అదేవిధంగా సిపితో మాట్లాడి గంజాయి బ్యాచ్ లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లతో కలిసి ఇలాంటి సమస్యలు మళ్లీ ఉత్పన్నం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారు.

గుడివాడలో ఘనంగా టీడీపీ సెమీ క్రిస్మస్ వేడుకలు

రైల్వే కళ్యాణ మండపంలో క్రిస్మస్ వాతావరణం

దైవ సేవకులతో క్రీస్తు సందేశమిచ్చిన రావి

కేక్ ను కట్ చేసి పేదలకు నూతన వస్త్రాల పంపిణీ

(వి న్యూస్ గుడివాడ): తెలుగుదేశం పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఇచ్చిన పిలుపుతో క్రైస్తవ సోదరులు భారీగా తరలివచ్చారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. దీనిలో భాగంగా కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో రావి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడివాడ నియోజకవర్గ, పరిసర ప్రాంతాల నుండి పెద్దఎత్తున క్రైస్తవ సోదరులు, దైవ సేవకులు, ప్రజలు తరలిరావడంతో రైల్వే కళ్యాణ మండపంలో క్రిస్మస్ పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. క్యాండిల్ ను వెలిగించి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు నూతన వస్త్రాలను బహుకరించారు. దైవ సేవకులతో కలిసి రావి క్రీస్తు సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటారన్నారు. క్రీస్తు జన్మించి 2వేల సంవత్సరాలు దాటినా ఆయనను కరుణామూర్తిగా, దయామూర్తిగా భావించి నిత్యం భక్తజనులు ప్రార్థనలు చేస్తున్నారన్నారు. ప్రేమ, త్యాగ నిరతికి క్రిస్మస్ పండుగ చిహ్నమని అన్నారు. కుల, మత భేదాలు లేకుండా ప్రతిఒక్కరూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీస్తు జన్మదినం నెలరోజుల ముందుగా క్రైస్తవులు సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. ఈ ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలను అందరి సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. క్రీస్తు చూపిన ప్రేమ, దయాగుణం వంటి మార్గాల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. క్రీస్తు కృపతో గుడివాడ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరికీ సమర్థవంతమైన పాలన అవసరమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి, రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు ఎంతగానో పాటుపడుతున్నారని గుర్తుచేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేందుకు అవసరమైన శక్తి సామర్థ్యాలను క్రీస్తు ప్రసాదించాలని వేడుకున్నారు. ప్రజలంతా చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని కోరారు. క్రిస్మస్ పండుగ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. కాగా గుడివాడ నియోజకవర్గం, పరిసర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది క్రైస్తవ సోదరులు, ప్రజలకు రావి ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. దైవ సేవకుల సమక్షంలో పలువురు ప్రముఖులు, నాయకులు మాజీ ఎమ్మెల్యే రావిని భారీ గజమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, టీడీపీ నేతలు కూడా పాల్గొన్నారు.

సేవతోనే మనిషికి సంతృప్తి : ప్రసన్నాంజనేయరాజు

శ్రీనగర్ 7వ లైను, అరండల్‌పేట, గుంటూరు

(వి న్యూస్, నెల్లూరు): పేద,మధ్య తరగతి,ధనవంతులు అందరూ కూడా ఒకరి అవసరాలు మరొకరి పై ఆధారపడి ఉంటుంది. ఇదొక సుఖసంతోషాల జీవిత చక్రమని తెలుగుదేశం పార్టీ బి.సి.సాధికార (భట్రాజు) కమిటీ రాష్ట్ర కన్వీనర్ ప్రత్తిగుడుపు ప్రసన్నాంజనేయ రాజు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు శ్రీనగర్ లోని మాతృశ్రీ వృద్ధుల ఆశ్రమం నందు సేవతాత్పరులు, శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు జన్మదినం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి వృద్దులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు మాట్లాడుతూ నీకు సేవ చేసేవాడే నీకు దేవుడు. నీతో సేవ చేయించుకునే వాడికి నీవు దేవుడివి. ఈవిషయం తెలుసుకుంటే పేదవాడి గొప్పతనం మనకు తెలుస్తుందని వివరించారు. అనంతరం వృద్దులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో స్కిల్ హబ్ కేంద్రాల ఏర్పాటు

(వి న్యూస్ మచిలీపట్నం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏ పి ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో నాలుగు స్కిల్ హబ్ కేంద్రాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలోని మచిలీపట్నం (99664 89796), పెడన (94404 44033), పామర్రు (80743 70846), పెనమలూరు (99599 88978) నియోజకవర్గాల్లో ఈ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని వనరులు, పరిశ్రమలలో ఉన్నటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని కాస్ట్ అండ్ డైమండ్ సెట్ జ్యూవలరీ (సి ఏ డి ఆపరేటర్), స్ట్రింగింగ్/ బీడింగ్ ఆర్టిసన్, కలంకారీ ఆర్టిసన్, ఆఫీస్ అసిస్టెంట్ , డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ , సెవింగ్ మెషిన్ ఆపరేటర్ , అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ , అసిస్టెంట్ మసన్ కోర్సులలో పదో తరగతి. ఐ.టి.ఐ. ఇంటర్మీడియేట్, డిప్లొమా, ఏదైనా డిగ్రీ విద్యార్హత గల నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. జిల్లా పరిధిలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత నియోజకవర్గాల వారీగా పైన పేర్కొన్న నంబర్లను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి:
టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

LOANS
HOME LOANS
BUSINESS
LOANS...
PLEASE
CONTACT:
9399936609

వి స్మార్ట్ యాడ్స్
కేవలం
రూ.100/-లకే
స్మార్ట్ యాడ్..

సంప్రదించండి
9848667347

LOANS
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి:
7095129660

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్
మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి:
చక్రిస్
మస్కిటోడోర్స్&విండోస్
గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర:
9848667347

LOANS
BUSINESS
LOANS
MORTIGAGE
LOANS
CONTACT :
9491624334

అమ్మబడును
మచిలీపట్నం
శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును.
కావల్సిన వారు
సంప్రదించండి:
సెల్: 7032931205
సంప్రదించు వేళలు:
ఉదయం11 - 2పిఎం

ఆర్గానిక్ తేనె
సెల్: 7981850205
ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో...
ఆర్గానిక్ తేనె కోసం
సంప్రదించండి:
7981850205

SRI ANJANEYA TRADERS
శ్రీ ఆంజనేయ ట్రేడర్స్
మచిలీపట్నం
ANTI PUNCTURE OIL
యాంటీ పంచర్ లిక్విడ్
మీ వాహనం ఏదైనా ఎటువంటి టైర్ అయినా
• టైర్ పంచర్ అవ్వడం • టైర్ వేడెక్కి పగిలిపోవడం • టైర్ అరిగిపోవడం
ఇలాంటి సమస్యలన్నిటికి చెక్ పెట్టండి
యస్. యస్. సీలెంట్ పంచర్ ఆయిల్
(యాంటీ పంచర్ లిక్విడ్)
BEL COMPANY Back side, Edepalli, Machilipatnam - 521001
Ph : 8555963793, 8143143422

వంట మనిషి కావలెను
మచిలీపట్నం
జల్లువారితోట
డీమార్టు వెనుక
నలుగురు గల
కుటుంబంనకు వంట
మనిషి కావలెను.
(నాన్‌వెజ్)
సంప్రదించండి:
(ఉదయం10
నుంచి2గంటల)
సెల్:7032931205

శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి
వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును.
సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి :
96407 54054-91828 17435

రత్నం కంప్యూటర్స్
వేసవి ప్రత్యేక కంప్యూటర్ కోర్సులు
20సం॥ల అనుభవం గల కంప్యూటర్ శిక్షణ సంస్థ. డైరెక్టర్ చే నడవబడు సంస్థ. మావద్ద ప్రత్యేక శ్రద్ధతో కంప్యూటర్ కోర్సులు నేర్పబడును.
M.S. OFFICE
D.T.P., TALLY.ERP9.,
INTERNET - CONCEPTS
HARD WARE
ఉదయం6గం॥ల నుండి రాత్రి 8 గం॥ల వరకు పిల్లలకు ప్రత్యేక బ్యాచ్‌లు కలవు.
కంప్యూటర్ హార్డ్‌వేర్ చేయబడును. నేర్పబడును
రత్నంకంప్యూటర్స్
జవ్వారుపేట, వాణిహాస్పటల్ ఎదురుగా.మచిలీపట్నం.
సంప్రదించండి:
9885789811

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్
(జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే
బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002
సెల్ : 9848520822

పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ప్రిన్సిపాల్, ఉద్యోగిని అరెస్ట్ చేయాలి : ఐద్వా ఎస్ఎఫ్ఐ

(వి న్యూస్ మచిలీపట్నం): మచిలీపట్నం చిలకలపూడి ఏపీ మైనార్టీ గురుకుల పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ప్రిన్సిపాల్, ఉద్యోగిని అరెస్ట్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశాయి. ఐద్వా జిల్లా కార్యదర్శి వి. జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. పవన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రిన్సిపల్, ఉద్యోగిని రాసలీలలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. భావితరాలను తీర్చిదిద్దే గౌరవప్రదమైన వృత్తిలో ఉండి విద్యాలయంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం ఉపాధ్యాయ వృత్తికి సిగ్గుచేటన్నారు. విద్యాబుద్ధులు నేర్పించి పిల్లల భవిష్యత్తును బంగారు బాటగా మలచాల్సిన ఉపద్యాయుడే ఇలా ప్రవర్తిస్తే తల్లితండ్రులు తమ పిల్లలను బడికి ఎలా పంపిస్తారని ప్రశించారు. ఇప్పటికే సినిమాలు , సీరియళ్లు, ఫోర్న్ వీడియోలు, అసభ్యకరమైన ఫోటోల వలన విద్యార్థుల జీవితాలు నాశనం కాకుండా చూడాల్సిన ఉపాధ్యాయుడు విద్యాసంస్థలో రాసలీలలు జరపడం హేయమైన చర్యని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు వలన తల్లితండ్రులు ఆందోళనకు గురవుతారన్నారు. విద్యాబుద్ధులు నేర్పించే గురువు ఇలాంటి చర్యలు వలన పిల్లలకు ఏం నేర్పిస్తారని ప్రశ్నించారు. విద్యాసంస్థలను పర్యవేక్షించాల్సిన అధికారులు స్పందించి ఇటువంటి నీచ పనులు చేస్తున్న ఉపాధ్యాయులు పట్ల కఠినంగా వ్యవహరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఉండాలని, కమిటీ వివరాలను నోటీసు బోర్డులో అందరికీ తెలిసేలా ఉండాలని సుప్రీంకోర్టు చెబుతున్న అధికారులు ఎక్కడ కూడా వాటిని అమలు చేయడం లేదన్నారు. కావున దీనిపై అధికారులు స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు శాఖలో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

తెలుగు విభాగం
DEPARTMENT OF TELUGU

(వి న్యూస్ మచిలీపట్నం): ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆద్వర్యం లో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది . ఈ సమావేశానికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా విశాఖ ద్వారకానగర్ వాణిజ్య పన్నుల శాఖ లో అసిస్టెంట్ కమీషనర్ గా పనిచేస్తున్న తెలుగు శాఖ పూర్వ విద్యార్థి దిబ్బి రాంబాబు ముఖ్య అతిధిగా,బహుగ్రంధకర్తభాషాశాస్త్రవేత్త ఆచార్య వెలమల సిమ్మన్న, డా దామెర వెంకట సూర్యారావు,డా మత్తే జయజీవితరాజు,డా యల్లమంద,డా జ్యోసుల కృష్ణబాబు వంటి పూర్వ విద్యార్థులు ఆత్మీయ అతిధులుగా హాజరయ్యారు.తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలుగు శాఖలో పని చేసిన ఆచార్యుల గొప్పతనాన్ని వారు పొందిన అవార్డు ల గురుంచి వారు సాధించిన ప్రగతి గురుంచి తెలియజేసారు.ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి దిబ్బి రాంబాబు మాట్లాడుతూ తమలాంటి ఎందరో విద్యార్థులకు వెలుగు దారులు చూపించిన తెలుగు సాహిత్యం మహొన్నతమైనదని అటువంటి తెలుగు సాహిత్యాన్ని బోధించిన మహనీయులు మన తెలుగు శాఖ లో ఉండటం మనకు గర్వకారణమన్నారు.పూర్వం దువ్వూరి వారు వ్యాకరణం భోధిస్తుంటే కట్టమంచి ఆయన పాఠం ఒక రెండు నిముషాలు విందామని వింటూ ఆ శ్రావ్యత కు ముగ్ధుడై క్లాస్ అయ్యేంత వరకు వింటూ ఉన్నారని అటువంటి లయాన్వితమైన మంత్రం ముగ్ధులను చేయగల సత్తా తెలుగు సాహిత్యానికి ఉందని అది తెలుసుకున్ననాడు సివిల్ సర్వీస్ ,గ్రూప్ లలో తన సత్తా చాటతాడని అందుకు ఉదాహరణ తానేనని తెలియజేసారు.ఆచార్య వెలమల సిమ్మన్న ప్రసంగిస్తూ తెలుగు శాఖలో పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఎక్కడెక్కడనుండో ఆత్మీయ మిత్రులు రావడం చాల ఆనందంగా ఉందని తెలుగు సాహిత్యంలో లబ్ధ ప్రతిష్టులైన మన తెలుగు శాఖ పండితులు రాసిన కావ్యాలనే నేటికీ విద్యార్థులు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని ఆనందం వెళ్లబుచ్చారు.1972 -74 బ్యాచ్ పూర్వ విద్యార్థి డా దామెర వెంకట సూర్యారావు మాట్లాడుతూ తెలుగు శాఖలో పనిచేసిన మహనీయులు అడుగుజాడలలో నడవటం వలెనే తమకు ఈ జ్ఞానం లభించిందని అటువంటి తెలుగు శాఖకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.భీమవరం నుండి విచ్చేసిన డా మత్తే జయజీవితరాజు తమజీవితాలకు సార్ధకత చేకూరిందంటే అది ఆంధ్ర విశ్వవిద్యాలయం చదవటం వల్లేనని ఇక్కడ తెలుగు శాఖలో ఆ రోజుల్లో సీటు తెచ్చుకోవటం అంటే ఉద్యోగం పొందినట్లేనని భావించేవారమని అటువంటి క్రమశిక్షణ ,విద్యార్థుల పట్ల అధ్యాపకుల పుత్ర వాత్సల్యం,చదువు పట్ల నిబద్ధత వెరసి మమల్ని మేము మర్చిపోయేటట్లు చేశాయని ఆ నాటి సంఘటనలను గుర్తుచేసుకున్నారు.కాకినాడ నుండి వచ్చిన పూర్వ విద్యార్థి డా జ్యోసుల కృష్ణ బాబు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం అంటే చదువుల తల్లి నడియాడిన ప్రాంతమా అన్నట్లు ఆ నాటి ఆచార్యులు పాఠాలు భోధించేవారని ఎక్కడెక్కడ నుండో వచ్చిన విద్యార్థులు అన్నతమ్ములు వలే అక్కచెల్లల వలే కలసిపోయి ఒకే కుటుంభంగా ఉండేవారమని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.1978 -80 బ్యాచ్ పూర్వ విద్యార్థి డా యల్లమంద మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం లో తాము చదవటం వలన సంఘం లో ఒక గౌరవం గుర్తింపు లభించాయని నేడు అంతకంటే ఎక్కువ లభిస్తున్నాయన్నారు.తాము తిరుగాడిన ప్రదేశాలు,తరగతి గదిలో కూర్చున్న సన్నివేశాలు మనసులను ఆనంద పారవశ్యం లో ముంచేతుతున్నాయన్నారు.ఇటువంటి కార్యక్రమాలకు రూపకల్పన చేసిన వైస్ ఛాన్సలర్ కి తెలుగు శాఖాధ్యక్షుల కి తెలుగు ఆచార్యులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం తెలుగు శాఖ ఆధ్వర్యంలో వెలువడుతున్న ఆంధ్ర సాహితి మాసపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డా అయ్య సీతారత్నం ,డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి ,డా కట్టెపోగు రత్నశేఖర్,డా పెండ్యాల లావణ్య , ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి),పరిశోధక విద్యార్థులు ,స్నాతకోతర విద్యార్థులు,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.హొ

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు

Sri Chaitanya School
Infinity Learn
SMART
TAP @ SRI CHAITANYA SCHOOL
TRAFFIC AWARENESS PROGRAMME

(వి న్యూస్ హనుమాన్ జంక్షన్): స్థానిక హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం, విద్యార్థులకు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా శనివారం ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎన్.బలరాం అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమాన్ జంక్షన్ సి.ఐ.నవీన్ నరసింహ మూర్తి, హనుమాన్ జంక్షన్ యస్.ఐ పి.శ్రీనివాస్, హైవే సెక్యూరిటీ ఆఫీసర్ సుందర్ రావు లను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సి.ఐ నవీన్ నరసింహ మూర్తి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల గురించి, పాటించాల్సిన నియమాల గురించి, విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.బలరాం మాట్లాడుతూ నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలకు కారణం ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమేనని విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ప్రతీ ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ లో విద్యార్థులు ప్లకార్డ్ లతో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో డీన్ చిట్టి బాబు, సి.బ్యాచ్ ఇన్చార్జి మురళీ, ఏ.ఓ.రమణ, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ ఇన్ చార్జి వజ్రం, సి.సి.ఎ.ఇన్ చార్జి మౌనిక, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రంగన్నగూడెంలో సమగ్ర భూ సర్వేలో దొర్లిన తప్పులను సరిదిద్దుతాం కృష్ణాజిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే : గోపాల రాజు

అమరావతి
#Save Amaravati
#Save Andhra Pradesh

(వి న్యూస్ బాపులపాడు): కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో సమగ్ర భూ సర్వేలో మొదటి దశలో పెద్ద ఎత్తున దొర్లిన తప్పులను సరిచేయాలని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు నేతృత్వంలో రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కు ఇటీవల విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఆయన ఆదేశాలు మేరకు శనివారం ఉదయం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాలులో కృష్ణాజిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ఎస్. గోపాల రాజు బాదిత రైతులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాధ్యత రైతుల తరపున గ్రామ ప్రముఖులు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన నోటీసుల ప్రకారం గ్రామంలో 1,615 ఎకరాల్లోని పెద్ద ఎత్తున 1,400 ఎకరాలకు సంబంధించి తప్పులు దొర్లాయని వీటిని సరిదిద్దకుండానే పాసుపుస్తకాలు ఇస్తామని చెబుతున్నారని ఈ తప్పులు సరిదిద్దాక పోతే భవిష్యత్తులో రైతులు కోర్టుకు వెళ్లాల్సిన దుస్తితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తూ రంగన్న గూడెం గ్రామం పై ప్రత్యేకంగా దృష్టి పెట్టి మళ్లీ రీ సర్వే చేయించి ఇప్పటివరకు జరిగిన పొరపాట్లను గ్రామస్థాయిలోనే సరిచేయాలని అసిస్టెంట్ డైరెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. గోపాల రాజు మాట్లాడుతూ రంగన్నగూడెం గ్రామంలో జరిగిన పొరపాట్లు వాస్తవమేనని అవి సరిదిద్దటానికి జిల్లా కలెక్టర్హొహొఆదేశాలు మేరకు త్వరలోనే ఎడిట్ ఆప్షన్ ద్వారా గ్రామ డి.ఎల్.ఆర్ (డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డ్)ను త్వరలోనే వెనక్కు తెప్పించి రైతులందరితో కమతాలు వారీగా చర్చించి పొరపాట్లను సరిదిద్దిన తరువాత పాసు పుస్తకాలు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ టీ. మల్లికార్జునరావు మాట్లాడుతూ డి.ఎల్.ఆర్ లో దొర్లిన తప్పులను సరిదిద్దటానికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వమని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చామని గ్రామంలోని రైతులందరూ 9(2) నోటీసులు తీసుకుని తప్పులను మండల మొబైల్ మెజిస్ట్రేట్ కు వెంటనే అప్పీల్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, రైతు ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, ఆళ్ల పాండురంగారావు, కనకవల్లి శేషగిరిరావు, పుసులూరు వెంకట్రావు, తుమ్మల వెంకటేశ్వరరావు,కొడాలి సాంబశివరావు,మొవ్వ పూర్ణ చంద్రరావు, మండల సర్వేయర్ జి. రంగారావు, విలేజ్ సర్వేయర్ సుష్మ, ఇన్చార్జి విఆర్వో రామాంజనేయులు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆ పన్నులను ఆదుకోవడం తోటి వారికి సాయపడడం మానవ ధర్మం

(వి న్యూస్ పెదకూరపాడు): ఆపన్నులకు ఆదుకోవడం తోటి వారికి సాయపడడం మానవ ధర్మమని, వరప్రసాద్ ప్రవృత్తిగా సామాజిక సేవను ఎంచుకొని వాటిని నిరాటంకంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా కొనసాగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ కోఆర్డినేటర్ దేవిరెడ్డి కిరణ్మై అన్నారు. పెద్దకూరపాడు లోని జెబీ స్కూల్ ప్రాంగణంలో జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ వరప్రసాద్ (బుజ్జి) జన్మదిన సందర్భంగా నెలకుదుటి చిలకాయమ్మ , వెంకట్రావుహొచారిటబుల్ ట్రస్ట్ సహకారముతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఐదు ట్రై సైకిల్స్ , రెండు వీల్ చైర్లు, పేదవారికి నాలుగు చక్రాల నెట్టుడు బండ్లు, 50 మంది దివ్యాంగ చిన్నారులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగవైకల్యం ఉందని కుంగిపోకుండా ఆత్మవిశ్వాసమే ఆయుధంగా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని ఆమె అన్నారు. తహసిల్దార్ క్షమారాణి మాట్లాడుతూ మానసిక ధైర్యంతో ,ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు ముందడుగు వేస్తే అంగవైకల్యం దూరం అవుతుందని అన్నారు. దాతలు నెలకుదిటి పనితేజ, కృష్ణ తేజలు మాట్లాడుతూ నాన్న స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమములో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు ,కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, షేక్ సుభాని, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాత్యాయిని, ఐ ఈ డి ఉపాధ్యాయులు ద్రోణాదుల భారతి,పెద్దలు షేక్ షమీవుల్లా షేక్ గఫూర్, ఫిజియోథెరపిస్ట్ కాటుమాల కుమారి, వీఆర్వో నరసింహారావు, ఐ ఈ డి ఉపాధ్యాయులు చిలకా సుబ్బారావు ,సుజిత ప్రియ ,సిఆర్పి వీరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ ని కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం భోజన వసతిని కల్పించారు.

రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్" కౌలు రైతు భరోసా యాత్ర

జనసేన పార్టీ - మచిలీపట్నం
జనసేన

(వి న్యూస్ మచిలీపట్నం): శనివారం మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటించనున్న గుంటూరు జిల్లా సత్తెనపల్లి కౌలు రైతు భరోసాయాత్ర గోడపత్రికలను జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి బండి రామకృష్ణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కౌలు రైతుల కొరకు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చేస్తున్న కృషి అభినందనీయమని గతంలో 30 కోట్ల రూపాయలు తన కష్టార్జితాన్ని మృతి చెందిన కౌలు రైతు కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్ అందజేశారని గుర్తు చేశారు ఆదివారం సత్తెనపల్లిలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున మూడు కోట్ల రూపాయలు అందజేయనున్నారని నాయకులు అన్నారు జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం నుండి వివిధ హొదాలో ఉన్న నాయకులు జనసేన పార్టీ కుటుంబ సభ్యులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఉరిమి సర్పంచ్ రమేష్, డివిజన్ ఇన్చార్జిలు కర్రీ మహేష్, మణి బాబు, పినిశెట్టి వేణు, బీరంసుదర్శన్, లంకె శ్రీనివాస్, కరుణాకర్, ఉడుముల బుజ్జి, రాజేష్ ,రాంజ్యోతి, నరసింహ, మైఖేల్ ,ప్రశాంత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు

చిన్నం ఇందిర w/o అరవ ప్రకాష్
డోనెం:2/ 91, కొత్తపూడి, మచిలీపట్నం., కృష్ణాజిల్లా వాస్తవ్యురాలిని. నా అసలు పేరు చిన్నం ఇందిర. నాకు అరవ ప్రకాష్తో వివాహం జరిగి తర్వాత నా పేరు అరవ ఇందిర అయ్యింది. అయితే నాకు సంబందించిన ఆధార్కార్డు, ఓటరుకార్డులలో అరవ ఇందిర అనే నమోదయ్యింది. చిన్నం ఇందిర అయినా అరవ ఇందిర అయినా నేనే అని గుర్తించగలరు.

ఇట్లు.,

అరవ ఇందిర W/O అరవా ప్రకాష్, డోనెం:2/91,కొత్తపూడి,
మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279